తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



### ముస్సిపల్ సిబ్బంది సమ్మెతో
# దుర్గంధపూరితంగా మారిన పట్టణం
### అవస్థల్లో ప్రజలు

వెంకటగిరి, జనవరి 7, ప్రభాతవార్త

మున్సిపాలిటీ సిబ్బంది గత 12 రోజుల నుండి సమ్మె చేస్తున్నందుకు వెంకటగిరి పట్టణంలో చెత్తాచెదారం పేరుకుని దుర్గంధపూరితంగా మారింది. పట్టణంలోని అన్ని వీధుల్లో చెత్త కుప్పలు పేర్కొని ఉన్నాయి. వీధుల్లో ప్రజలు నడిచేందుకు కూడా కష్టంగా మారింది. చెత్త కుప్పలు పేర్కొన ఉన్నందువల్ల పందుల సంచారం కూడా పెరిగిందని స్థానికులు వాపోతున్నారు. వీధిలో ఉన్న చెత్త గాలికి ఇళ్లల్లోకి వస్తున్నట్లు పట్టణ వాసులు ఆవేదన చెందారు. మున్సిపాలిటీ సిబ్బంది సమ్మెలో వీధి దీపాల కూడా పట్టణంలో వెలగడం లేదు. తాగునీటి సమస్య కూడా సిబ్బంది సమ్మె వల్ల ఏర్పడింది. సిబ్బంది సమ్మె ఎప్పుడు విరమిస్తారు. సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

వీధుల్లో పేరుకొని ఉన్న చెత్తాచెదారం

# ఎన్నికల బదిలీలు షురూ!

**మూడేళ్ళు పూర్తయిన పోలీసు అధికారులకు స్థానచలనం**
**-త్వరలో రెండు జిల్లా ఎస్పీలు,తిరుపతి కలెక్టర్‌కు తప్పని బదిలీ!**

తిరుపతి, చిత్తూరు, కుప్పం, జనవరి 7 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో, నిష్పక్షపాత...నిజాయితీగా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తిరుపతి, చిత్తూరుజిల్లాల్లో పోలీసు అధికారుల బదిలీలు మొదలయ్యాయి. ముఖ్యంగా 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తొలిరోజుల్లో రెవెన్యూ, పోలీసుశాఖల్లో ఎస్ఐల స్థాయి నుండి డిఎస్పీ, అదనపు ఎస్పీలు, జిల్లా ఎస్పీల వరకు, రెవెన్యూశాఖలో తాశీల్దార్లు, ఆర్‌డిఒలు, డిప్యూటీ కలెక్టర్లు చివరకు జిల్లా కలెక్టర్లు కూడా గత మూడు, నాలుగుసంవత్సరాలుగా ఒకేచోట పనిచేస్తున్నారని ఎన్నికల కమిషన్ గుర్తించింది. ఇప్పటికే అవసరమైన నివేదికలు కూడా తెప్పించుకుంది. ఆ మేరకు ఎన్నికలకు ముందే కీలకమైన పోలీసు, రెవెన్యూశాఖల్లో అధికారుల బదిలీలు మొదలయ్యాయి. తాజాగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ముప్పైమంది సర్కిల్ ఇన్స్‌పెక్టర్లను బదిలీచేస్తూ అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు జిల్లాలో చిత్తూరు ఈస్ట్ సర్కిల్ సిఐ గంగిరెడ్డిని చిత్తూరు ఎస్.బి.కి బదిలీ చేశారు. కుప్పం అర్బన్ సిఐ శ్రీధర్ (చిత్తూరు సోషియల్‌మీడియా, సైబర్‌క్రైంసెల్)కు బదిలీ అయ్యారు. చిత్తూరు దిశ పిఎస్ సిఐ బాలయ్య (చిత్తూరు డిసిఆర్‌బి)బదిలీ అయ్యారు. అలాగే విఆర్‌లో ఉన్న సిఐలు సుబ్రమణ్యం, ఆశీర్వాదం, ప్రసాద్‌బాబు, చల్లనిదొరలను విఆర్‌లోనే కొనసాగించారు. తిరుపతి జిల్లాలో ఎంఆర్‌పల్లి సి.ఐ. సుబ్రమణ్యంరెడ్డి, బిఎన్ కండ్రిగ సి.ఐ. విక్రమ్, తిరుమల ఎస్బీ సిఐ రామకృష్ణాచారి, పుత్తూరు అర్బన్ సిఐ లక్ష్మీనారాయణ, తిరుపతి సిసిఎస్ సిఐ ప్రవీణ్‌కుమార్, తిరుపతి పిసిఆర్ సిఐ చిరంజీవి రావు, తిరుపతి సిసిఎస్ సిఐ రవీంద్రనాథ్, ట్రాఫిక్ సిఐ శివప్రసాద్, ఎస్సీ, ఎస్టీ సెల్ సిఐ నాగరాజు, సిఐలు బివి శ్రీనివాసులు, ఆర్ఎస్ మధుబాబులను విఆర్‌లో కొనసాగించారు. ఆర్‌ఎస్‌టిఎఫ్ సిఐగా బాలకృష్ణ, చంద్రగిరి సిఐ రాజశేఖర్ తిరుమల ఎస్‌బికి బదిలీ అయ్యారు. తిరుచానూరు సిఐ శివప్రసాద్‌రెడ్డి తిరుపతి ఎస్‌బి, భాకరాపేట సిఐ సురేంద్రనాథ్‌రెడ్డి తిరుపతి పిసిఆర్, తిరుమల వన్‌టౌన్ సిఐ జగన్మోహన్‌రెడ్డి తిరుపతి డిటిసి, తిరుపతి డిటిసి సిఐ వెంకటప్ప తిరుపతి సిసిఎస్‌కు బదిలీ అయ్యారు. అలాగే తిరుపతి సిసిఎస్ సిఐ అమరనాథ్‌రెడ్డి తిరుపతి సోషియల్ మీడియా, సైబర్ క్రైం, తిరుపతి సైబర్ క్రైం సిఐ రామచంద్రారెడ్డి తిరుపతి ఎస్సీ, ఎస్టీ సెల్, తిరుపతి ఎస్‌బి సిఐ శ్రీనివాసులు తిరుపతి డిసిఆర్‌బికి, విఆర్‌లో ఉన్న సిఐ వినోద్‌కుమార్‌కు తిరుపతి సైబర్ క్రైం, పుత్తూరు రూరల్ సిఐ భాస్కర్‌నాయక్‌ను పుత్తూరు రూరల్ సర్కిల్, శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజుయాదవ్‌ను తిరుపతి డిటిఆర్‌బికి బదిలీ చేశారు. బదిలీ ఉత్తర్వులుఅందుకున్న పోలీసు అధికారులు ఆయాచోట్ల రిపోర్టుచేయాలని పేర్కొన్నారు.

# పూతలపట్టు వైకాపాలో వీడని అభ్యర్థిత్వం

**సందిగ్ధంలో డాక్టర్ సునీల్ అభ్యర్థిత్వ భవితవ్యం**
**- తెరపైకి పలువురి పేర్లు**

చిత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త:

పూతలపట్టు నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు జరుగనున్న ఎన్నికల్లో అభ్యర్థిత్వం ఇవ్వమని ఖరాఖండిగా చెప్పి కొత్త అభ్యర్థిత్వంను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ పేరు ఖరారు చేస్తున్నట్లు లీకులు ఇచ్చింది. ఈ లీకులు ఇచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ వైకాపా అధిష్టానం డాక్టర్ సునీల్ పేరును ఇప్పటికి ఖరారు చేయలేదు. పూతలపట్టు నియోజకవర్గ వైకాపా అభ్యర్థిత్వం ఖరారులో పార్టీ అధిష్టానం జాప్యం చేస్తుండటంతో తెరపైకి కొత్త పేర్లు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా అన్నమయ్య జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లోకవర్ధన్ పేరు ముందు వరుసలో చేరింది. ఈయనతో పాటు వైకాపా అభ్యర్థిత్వం కోసం పలువురు నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలను కలిసి తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పూతలపట్టు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుపై నియోజకవర్గ నాయకుల్లో గత రెండు సంవత్సరాలుగా అసంతృప్తి వుండేది. ఎంత అసంతృప్తి వున్నప్పటికీ అప్పటికప్పుడు ఏమి చేయలేని పరిస్థితి వుండటంతో నియోజకవర్గ పరిధిలోని నాయకులు ఇదే విషయంను పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సారి కచ్చితంగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు అభ్యర్థిత్వం రాదని ముందే నిర్ణయంచుకొన్న నియోజకవర్గ పరిధిలోని కీలక నేతలు ప్రత్యామ్నాయ నాయకుడి కోసం అన్వేషణ



సాగించారు. ఈ మేరకు ఆర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డి అనుచరుడు ప్రస్తుత యాదమరి ఎంపిపి సురేష్‌బాబు పేరును నియోజకవర్గ పరిధిలోని వైకాపా నాయకులు పరిశీలించి ప్రతిపాదించడానికి సిద్ధం అయ్యారు. ఈ పరిస్థితుల్లో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనకు అందుబాటులో వున్న సర్వేలతో ఒక నిర్ణయానికి వచ్చి ఈ సారి ఎన్నికల్లో పూతలపట్టు నుండి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కు అవకాశం ఇస్తే ఎలా వుంటుందని ప్రశ్నించడంతో జిల్లా వైకాపా నాయకులు షాక్ తినాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. ఈ క్రమంలో పూతలపట్టు నుండి ఎవరి పేరును ప్రతిపాదించకూడదని మనకంటే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందుచూపుతో వున్నారని జిల్లా నేతలు భావించి మిన్నకుండిపోయారు. అభ్యర్థిత్వంకు డాక్టర్ సునీల్ పేరు ఖరారు చేస్తున్నట్లు లీకులు ఇచ్చి ఇప్పటికీ పేరు ప్రకటించకపోవడంతో అభ్యర్థిత్వంపై ఆశలు పెట్టుకొన్న పలువురు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో యాదమరి మండలం కీనాటంపట్టికి చెందిన విద్యాసాగర్, చిత్తూరు రూరల్ మండల ఎంపిపి కుటుంబ సభ్యులు, ఐరాల మండలానికి చెందిన ఒక రిటైర్డ్ డిఎస్పీలు ఇప్పటికే అభ్యర్థిత్వం కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. వైకాపా అభ్యర్థిత్వం చివరి నిమిషం వరకు డాక్టర్ సునీల్ వైపు మొగ్గు చూపే అవకాశం వుంటుందని చివరి నిమిషంలో ఎద్దైనా అనూహ్య మార్పులు చోటు చేసుకొంటే డాక్టర్ హర్షవర్ధన్ పేరు ఖరారు కావచ్చునని తెలుస్తోంది.

# గ్రామాల్లో విషజ్వరాలు

**మంచం పడుతున్న రోగులు - పేరుకే వైద్య శిబిరాలు**



అక్కరాపక వీధుల్లో చెత్తాచెతారం

దొరవారిసత్రం, జనవరి 7 ప్రభాతవార్త

గ్రామాల్లోని ప్రజలు రోజురోజుకు రోగాలతో మంచాన పడుతున్నారు. మారుతున్న వాతావరణం, విపరీతంగా కురుస్తున్న మంచుకు పల్లె వాసులు రోగాలకు దగ్గరవుతున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా జలుబు, దగ్గు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తున్నాయి. గ్రామాల్లో నామమాత్రంగా ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నారే గాని ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో రోగులకు ఉపయోగపడిన దాఖలాలు లేవని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మారుతున్న వాతావరణంతో పాటు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోతోంది. దొరవారిసత్రం మండలం అక్కరపాక, తనయాలి, బూదూరు, ఏకొల్లు, మోదుగులపాలెం, బురదమడుగు తదితర గ్రామాల్లోని ప్రధాన వీధులు చెత్తాచెదారంతో నిండిపోయాయి. మరోవైపు గుంటల్లో వర్షపు నీరు, మురికి నీరు చేరి దోమల ఉత్పత్తి పెరిగిపోతోంది. పారిశుధ్యం విషయంలో సంబంధిత శాఖవారు గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తూ విష జ్వరాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా టైఫాయిడ్, కీళ్ల వాతంతో పాటు దగ్గు, జలుబుతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని ప్రైవేటు ఆసుపత్రుల వారు వేలకు వేలు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో అంటు వ్యాధుల నివారణతో పాటు పారిశుధ్యం విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కాణిపాకంలో ఘనంగా ఆలయశుద్ధి సేవ



కాణిపాకం ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తిరుపతి గుడి-బడి బృందం

కాణిపాకం, జనవరి 7 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఆదివారం ఆలయ శుద్ధి కార్యక్రమంను నిర్వహించారు. తిరుపతి గుడి-బడి బృందంచే ఆలయ శుద్ధి సేవ కార్యక్రమంను నిర్వహించారు. గుడి-బడి బృందం 120 మంది ఆదివారం కాణిపాకం చేరుకుని ఈకార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలైన శ్రీవరదరాజస్వామి ఆలయం, మణికంఠేశ్వరాలయం, ఆస్థానమండపం, ఈఓ కార్యాలయం ఆలయ నాలుగు మాడీవీధులు. తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

**ఎస్మా జీవో కాపీని తగులపెట్టిన**
# అంగన్‌వాడీలు

వెంకటగిరి, జనవరి 7, ప్రభాతవార్త



జీవో కాపీలను దగ్ధం చేస్తున్న అంగన్‌వాడి సిబ్బంది

అంగన్వాడీలకు జీతాలు పెంచేంత వరకు సమ్మెను ఆపమని, ఎన్ని జీవోలు తెచ్చిన భయపడే ప్రసక్తే లేదని ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు హెచ్చరించారు. గత 27 రోజుల నుండి వెంకటగిరిలో జరుగుతున్న అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించమని సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చీమకుట్టినట్టు కూడా లేకుండా ఉందని, సమ్మెను బెదిరింపు ద్వారనతో ఆపేందుకు కేంద్రాల తాళాలు పగలగొట్టడం ఎస్మా ప్రయోగిస్తామని జీవోలు తేవడం బెదిరించే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మీరు ఎన్ని జీవోలు తెచ్చిన అంగన్‌వాడీ కార్యకర్త జీతాలు పెంచేంతవరకు భయపడే ప్రసక్తే లేదని జీవో కాపీని అంగన్‌వాడిలు తగలబెట్టారు. సగటు మనిషి జీవించడానికి సరిపోవు జీతాలను ప్రభుత్వం నిత్యవసర సరుకులు ధరలను పెంచి పేదవాడి నడ్డి ఇరుస్తుందని ఎద్దేవ చేశారు. మీరు ఇచ్చిన మాట ప్రకారమే వెయ్యి రూపాయలు జీతం తెలంగాణ కంటే అదనంగా ఇస్తామని చెప్పిన మాట వాస్తవమే కదా మీరు ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోలేక అంగన్‌వాడి విధులు ఎమర్జెన్సీ విధులు కాపు, ఎస్మా చట్టం వర్తించదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐసిడిఎస్ వెంకటగిరి ప్రాజెక్ట్ అధ్యక్షులు ఏ మంజుల మండల అధ్యక్షులు సుభాషిని 150 మంది అంగన్వాడీలు, ప్రాజెక్టు లీడర్స్ సెక్టార్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి సంస్కరణలకు శ్రీకృష్ణదేవరాయులు శ్రీకారం



### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు, జనవరి 7 ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశంలో అవిచ్ఛిన్నమైన హైందవ సామ్రాజ్యంను స్థాపించిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు, చరిత్ర పురుషుడు శ్రీకృష్ణదేవరాయులు మానవాళి సంస్కరణలకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర భూగర్భగనులు, విద్యుత్, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరులోని జాతీయ రహదారిలో భీమగానిపల్లి వద్ద ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయుల విగ్రహంను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయుల పాలన అనంతరం దేశంలోని అనేక ప్రాంతాలు అనేక పాలకులు ప్రజా సంక్షేమానికి కట్టుబడి పాలన సాగించారన్నారు. ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా శ్రీకృష్ణదేవరాయులు పాటించిన సుపరిపాలనా విధానాలు నేటికి ఆదర్శమన్నారు. ప్రజలను సమదృష్టితో పరిపాలించడం, అందిరికీ సంక్షేమ ఫలాలు అందించడం శ్రీకృష్ణదేవరాయుల పాలనను ఆదర్శంగా తీసుకొని నేటి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో 600 హామీలకు పైగా ప్రజలకు హామీ ఇచ్చి అధికారం చేపట్టి అమలు చేయలేక పారిపోయిన చంద్రబాబునాయుడు ఏనాడైనా శ్రీకృష్ణదేవరాయులు సంస్కరణల గురించి ఆలోచించి వుంటే రాష్ట్రం ఎప్పుడో బాగుపడేదన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు రాయల వారి కాలం నాటి సుభిక్షమైన పరిపాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎన్.రెడ్డప్ప, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ ఆడపా శేషు, మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, కొండవీటి నాగభూషణం, ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, వైకాంపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతుగుంట పల్లిలో జల్లికట్టు సంబరాలు

**పోటెత్తిన జనసందోహం**
**పోట్లగిత్తలతో పోరాటం**



రామచంద్రాపురం, జనవరి 7 ప్రభాతవార్త:

అనుప్పల్లి పంచాయతీ, నూతుగుంట పల్లిలో ఆదివారం జల్లికట్టు సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఏడాదికి ఒకమారు ఏరువాక ముగిశాక పశువులకు పూజలు నిర్వహించి పండుగ జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. ఇందులో భాగంగా పాడిరైతులు తమ ఆవులు, ఎద్దులను ఉదయాన్నే శుద్ధి జలాలతో శుభ్రం చేశారు. కొమ్ములను నున్నగా అరగదీసి వాటికి రంగులద్దారు. చెక్కను అందంగా మలిచి కొమ్ములకు కట్టి పౌరుషంతో రంకెలేస్తున్న పశువులను జనంలోకి వదలిపెట్టారు. పశువుల కొమ్ములకు కట్టిన పట్టీని సొంతం చేసుకోవడాన్ని పౌరుషానికి ప్రతీకగా భావించే యువత పోటెత్తిన ఉత్సాహంతో ముందుకు దూకారు. ఈ క్రమంలో పట్టీని సొంతం చేసుకునే వారు కొందరైతే, ఆ ప్రయత్నంలో గాయాల పాలైన వారు మరి కొందరు జల్లికట్టు సంబరాలను ఆస్వాదించారు. ఈ సంబరాలను వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తిలకించి, ఆస్వాదించారు.

# ప్రతి అర్హునికి పెన్షన్ అందించటమే లక్ష్యం

**బియ్యపు మధుసూధనరెడ్డి**

శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త

సమాజంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌ను అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. సూర్యుడు ఉదయించటం ఆలస్యం అవుతుందేమో కానీ సరిగ్గా నెల 1 వ తేది తలుపు తట్టి పెన్షన్‌ను అందిస్తున్న ఏకైన రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అని, దానిని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వంలోలా నేడు జన్మభూమి కమిటీల్లేదని అధికారులకు లంచాలు ఇవ్వాల్సిన పని లేదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో కొత్త పెన్షన్ కావాలంటే పాత వారు ఎవరో చనిపోతే తప్ప సాధ్యమయ్యేది కాదని నేడు జగన్మోహన్‌రెడ్డి హయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్‌ను అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల మెనిఫేస్టోలో జగనన్న ప్రకటించినట్లు అవ్వాతాతలకు అడపడచులకు మాట తప్పకుండా రూ.3వేలు ఈ నెల నుంచి అందిస్తున్నామన్నారు. పేదలకు మంచి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు లేని పోని అడ్డంకులు సృష్టిస్తూ సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ధ్వజమెత్తారు.



**చంద్రబాబు లిప్టిక్ లాంటి వాడు**

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు లిప్టిక్‌లాంటి వాడని, చెరిపేస్తే చెరిగిపోతాడని, కానీ జగనన్న చక్కని చిరునవ్వుతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పలు సంక్షేమ పథకాలను అందిస్తూ ఆదుకుంటున్నారన్నారు. శ్రీకాళహస్తిలో బొజ్జల సుధీర్‌రెడ్డికి తెలుగుదేశం టిక్కెట్ల పాకులాటలో ఆర్నెల్లుగా శ్రీకాళహస్తిలో మకాం పెట్టి డ్రామాలాడుతున్నారన్నారు. శ్రీకాళహస్తి ప్రజల్ని 35 సంవత్సరాల పాటు ఏలిన బొజ్జల కుటుంబీకులు గెలిచిన తరువాత కనబడరని, హైదరాబాదులో మకాం పెట్టే వారు ఈసారి చంద్రబాబునాయుడు టిక్కెట్లు ఇవ్వనని ప్రకటించటంతో ఇక్కడ మకాం పెట్టారని ధ్వజమెత్తారు. ఎంచిన రూ.3వేల పెన్షన్లను లబ్దిదారులకు అందించారు. బర్రె హేమభూషణ్‌రెడ్డి, కూనాటి రమణయ్య,.జడ్‌పిటిసి సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, బత్తిశెట్టి, వయ్యాల కృష్ణారెడ్డి, కందాటి ఈశ్వరరెడ్డి, గోవిందరెడ్డి, శ్రీకాళహస్తి ఏర్పేడు మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

**ఫైరింగ్‌లో ప్రతిభ కనబరిచిన**
# అధికారులకు, సిబ్బందికి అభినందనలు

**తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి**

తిరుపతి క్రైం, జనవరి 7, ప్రభాతవార్త



మొబిలైజేషన్‌లో భాగంగా జరుగుతున్న ఫైరింగ్ ప్రాక్టీసులో భాగంగా ఆదివారం కళ్యాణి డ్యామ్ వద్ద పోలీస్ డిపార్టుమెంటుకు చెందిన ఫైరింగ్ రేంజ్ నందు ఏఆర్ సిబ్బంది, అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహిస్తుండగా జిల్లా ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎస్పి కూడా స్వయంగా పలు రకాల తుపాకులతో నీల్ పోజిషన్, స్టాండింగ్ పొజిషన్, లయింగ్ పొజిషన్‌లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణరక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని తెలిపారు. ఫైరింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పిలు శాంతి భద్రత కులశేఖర్, నేర విభాగం విమలకుమారి, సెబ్, డిఎస్పిలు రాజేంద్ర, గిరిధర్ సెబ్, దిశ కాటమరాజు, తిరుమల భాస్కర్ రెడ్డి, చంద్రగిరి యశ్వంత్, రేణిగుంట భవ్య కిషోర్, తిరుపతి సురేంద్ర రెడ్డి, క్రైం రవికుమార్, ఏఆర్ రవీంద్రారెడ్డి, చంద్రశేఖర్, సిఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు లక్ష మెజార్టీయే ధ్యేయంగా పనిచేద్దాం

- ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం , జనవరి 7 ప్రభాతవార్త** వచ్చే ఎన్నికల్లో కుప ్పంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు లక్ష మెజార్టీ సాధనే ధ్యేయంగా పనిచేద్దామని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం బెంగళూరు నగరంలో నివశిస్తున్న కుప్పంప్రజల టిడిపి ఫోరం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రస ంగించారు. కుప్పానికి చంద్రబాబు చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెదేపా అధికారంలో రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రేపటి భవిష్యత్తు తెలుగుదేశంపార్టీతోనే అని ప్రజలకు తెలపాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డా॥ కంచర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి ఫోరం నేతలు పాల్గొన్నారు.

## అయోధ్యరామాలయం అక్షితలు పంపిణీ

కుప్పం, జనవరి 7 ప్రభాతవార్త

అయోధ్యనగరంలోని శ్రీరామాలయం నుంచి వచ్చిన అక్షితలను స్థానిక శేఖర్ నగర్‌లోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ అక్షితలను భక్తులకు పంచారు. ఈనెల 22న అయోధ్య రామాలయం ప్రారంభం సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు. నేతలు రాజ్‌కుమార్, తులసినాథ్, అనంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసి హాస్పిటల్‌చే కంగుందిలో ఉచిత వైద్య శిబిరం

కుప్పంరూరల్, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని కంగుంది గ్రామంలో కుప్పం కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డా॥ మంజునాథ్ అధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. ఈసందర్భంగా దాదాపు రెండువందల మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు అందించారు. ఈసందర్భంగా డా॥ మంజునాథ్ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో ప్రజలకు తక్కువ ఖర్చుతోనే ఆధునాతన వైద్య సేవలు అందుబాటులో తెచ్చామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకోసం ఈ వైద్య శిబిరాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, సర్పంచ్ ధనశేఖర్, వైస్ సర ్పంచ్ తిరుపతి, నేతలు అల్లాబకష్, దౌలత్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి చూపాలి - ఎమ్మెల్సీ భరత్



**గుడుపల్లె, జనవరి 7 ప్రభాతవార్త** యువత క్రీడలపై ఆసక్తి చూపాలని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. ఆదివారం ఒంటిపల్లిలో నూతనంగా పార్టీలో చేరిన యువతను ప్రోత్సహించేందుకు వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈస ందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విజేతలకురూ10001లుఎమ్మెల్సీ భరత్, రన్నర్లకు రూ5001లు సర్పంచ్ రామూర్తిలు అందిస్తారన్నారు. కాగా కుప్పం మండలం దాసేగానూరు పంచాయతీ గుట్టపల్లి కాలనీకృష్ణప్పమృతి చె ందడంతో అతని కుటుంబానికి ఎమ్మెల్సీ భరత్ పదివేల ఆర్థికసాయం అందించారు.

## ప్రమాదకర మలుపుల్లో హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు

వి.కోట, జనవరి 7 ప్రభాతవార్త



వి.కోట అర్బన్ సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర మలుపుల్లో అర్బన్ సిఐ లింగప్ప హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలునడపడం, అతివేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణాలు చేయరాదని సూచించారు. తరచూప్రమాదాలుజరిగే దాసార్లపల్లి, పాపేపల్లి, కొమ్మరిమడుగు, వి.కోట అంబేద్కర్ సర్కిల్ తదితర చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటుచేయించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక్కలిగర విభాగం అధ్యక్షుడిగా మునెప్ప

**శాంతిపురం, జనవరి 7 ప్రభాతవారత** శాంతిపురం మండల తెదేపా ఒక్కలిగర విభాగం అధ్యక్షుడిగా సొన్నేగానిపల్లికి చెందిన మునెప్పను ఎన్నుకున్నారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ తనవంతు అధినేత చంద్రబాబుకు మెజార్టీ సాధనకు కృషి చేస్తానన్నారు. అనంతరం అతన్ని దేశం నేతలు ఘనంగా సత్కరించారు. విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, ఉయ్యాల జయరాంరెడ్డి, ఎల్.జయరాం రెడ్డి, మణి, శివ, అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త కుటుంబంకు ఆర్థికసాయం

**రామకుప్పం, జనవరి 7 ప్రభాతవార్త**

మండలంలోని ననియాలకు చెందిన తెదేపా కార్యకర్త నీలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో టిడిపి నేతలు ఆమె మృతికి నివాళులు అర్పించారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు బాధిత కుటుంబానికి పదివేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, నేతలు రామూర్తి, గజేంద్ర, మనోహర్, కామరాజునాయక్, వేణునాయుడు, వెంకటేష్, గంగాధర్, దశరథప్ప పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం

**పెనుమూరు, జనవరి 7 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ నీలకంఠేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం పెనుమూరు, కావూరివారిపల్లె గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని, ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు ఆర్థికంగా ముందడుగు వేయాలన్నారు. రైతు భరోసా, ఉపాధి హామీ తదితర పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గుత్తా వాసుదేవనాయుడు, బిజెపి నాయకులు రామకృష్ణమనాయుడు, గోపాల్‌నాయుడు, గురుమూర్తి, గిరి, బాలయ్య, అధికారులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

**కాణిపాకం, జనవరి 7 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు ఆదివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు కరీంనగర్‌కు చెందిన సత్యనారాయణ అనే భక్తుడు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలిసి ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌లకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్



**కాణిపాకం, జనవరి 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదివా రం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించు కున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆలయ సూపరెండెం ట్ శ్రీధర్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపు రం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవామార్గంలో జీవించడమే నిజమైన జీవితం

బాలసముద్రం(చౌడేపల్లి), జనవరి 7 ప్రభాతవార్త సేవా మార్గంలో జీవించడమే నిజమైన జీవితమన్న స్వామి వివేకానంద మార్గంలో నరేన్ ఫౌండేషన్ సభ్యులు నడుస్తున్నారని విద్యావేత్త మాదిరాజు వెంకట్రమణరాజు అన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జయవారాహి ఆసుపత్రుల సమూహ సభ్యుడు డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు, స్విమ్స్ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్ రాజమణి సహకారంతో నరేన్ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాలసముద్రం పంచాయతీ కార్యాలయం వద్ద మెగావైద్యశిబిరం జరిగింది. డాక్టర్ సురేంద్రబాబు ప్రసంగిస్తూ సమాజ సేవకోసమే నరేన్ ఫౌండేషన్‌ను స్థాపించామన్నారు. వైద్యంతోపాటు ప్రతిభ గల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాట్లు వివరించారు. మెగా వైద్యశిబిరంలో దాదాపు 500మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. మాజీ ఎంపిపి ఎం.చంద్రవదన, మాదిరాజు ప్రదీప్‌రాజు, ఎం.విజయలక్ష్మి, సుధాకర్‌రెడ్డి, నరేన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తులసీరామ్, కోశాధికారి నరేష్‌బాబు, కార్యదర్శి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు, సహాయ కార్యదర్శి మోహన్‌కుమార్, మణి, బాల, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైకాపాలో చేరిక



రామకుప్పం, జనవరి 7 ప్రభాతవార్త మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన ముప్పై కుటుంబాలు ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. ఈసందర్భంగా వారిని మంత్రి పార్టీ కండువా కప్పి సాదర ంగా ఆహ్వానించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తాము పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో ఎంపి రెడ్డెప్ప, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, సర్పంచ్ మురళి, నేతలు రామిరెడ్డి, యశ్వంత్‌రెడ్డి, మధు, ప్రకాష్, భరత్, ప్రవీణ్, పవన్, శేషాద్రి పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మున్సిపల్ కార్మికుల చెవిలో పువ్వు



- ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన

**చిత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త:** ఎన్నికల హామీలో అధికారంలోకి వస్తే పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కార్మికుల చెవిలో పువ్వు పెట్టారని జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు నాగరాజు ధ్వజమెత్తారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆదివారం ఎఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యంను దృష్టిలో వుంచుకొని పారిశుధ్య కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరిం చడానికి వారిని చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారంను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో జరుగనున్న పరిణామాలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యత వహించా ల్సి వుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకురాలు శోభారాణి, ఎఐటియుసి నాయకులు దాసరి చంద్ర, మణి, రమాదేవి, గోపినాథ్, రఘు, లతారెడ్డి, జయశంకర్, సుభాషిణి, రమణి, శోభన్‌బాబు, సుకన్య, ఈశ్వర, భాగ్య, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

చౌడేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త సొంతలాభం కొంత మానుక...గట్టిమేలు తలబెట్టవోయ్...అన్న గురజాడ స్ఫూర్తిగా సమాజ సేవకు మేము సైతం పాటుపడుతున్నామని స్థానిక ఉన్నతపాఠశాల పూర్వపు విద్యార్థుల(1977-78)సంఘ సభ్యులన్నారు. ఆదివారం ఉన్నతపాఠశాల ఆవరణంలో శంకర్‌నేత్రాలయం బెంగళూరు వారిచే ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. జన్మనిచ్చిన గడ్డకు, భవిష్యత్తునిచ్చిన పాఠశాలకు తమ వంతు సాయమందించాలన్న ఉద్దేశ్యంతో 2005నుంచి కరోనా 3యేళ్ళు మినహా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహిస్తున్నామనీ, ఇప్పటి వరకు దాదాపు 5వేల మంది వరకు ఉచిత ఆపరేషన్లు నిర్వహించామన్నారు. వైద్యశిబిరానికి 350మంది హాజరుకాగా 152మంది శస్త్రచికిత్సకు ఎంపికయ్యారన్నారు.

## విగ్రహావిష్కరణలో చౌడేపల్లి నాయకుల సందడి



**చౌడేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రం పుంగనూరులో ఆదివారం జరిగిన శ్రీకృష్ణదేవరా యల కాంస్య విగ్రహావిష్కరణలో చౌడేపల్లి బలిజసంఘ నాయకుల సందడి కనిపించింది. ఉదయాన్నే బలిజసంఘం ఆధ్వర్యంలో వందలాది మంది ఆవిష్కరణా మహోత్సవానికి తరలి వెళ్ళారు. ఎంపిపి జి.రామ్మూర్తి, మాజీ ఎంపిపి శ్రీరామ్ రెడ్డిప్రకాష్, మిద్దింటి కిషోర్, సర్పంచు శ్రీరామ్ భరత్‌వరుణ్, కళ్యాణ్ భరత్, పిల్లారి జీవన్‌ప్రకాస్, లీలాకుమార్‌నాగ్, కడియాల మహేష్, పవన్‌రాయల్, హరీష్‌రాయల్, సాయి చరణ్, పట్టణంలోని బలిజ సంఘం నాయకులు, స్థానికులు విగ్రహావిష్కరణకు వెళ్ళిన వారిలో వున్నారు.

## పుస్తక నిక్షిప్త కేంద్ర ప్రారంభం

సదుం, జనవరి 7 ప్రభాతవార్త

సోమల మండలం పొదలగుంటపల్లెలో ఆదివారం నూతనంగా పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ మధుబాల ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలకు వార్తాపత్రికలు పుస్తకాలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంచాలని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరు చదువుకోవడం అలవరచుకోవాలని సూచించారు. సమయానికి ఈకేంద్రం తెరచి ఉంచాలని కోరారు. కార్యక్రమంలో సోమల మండల గ్రంధాలయాధికారి రామకృష్ణ, పుస్తక నిక్షిప్తకేంద్రం నిర్వహకురాలు రాధ, గొంగివారిపల్లె, చింతపర్తివారిపల్లె, నడిగడ్డ గ్రామాల పుస్తకనిక్షిప్త కేంద్రాల నిర్వాహకులు బాలాజీ, గురుసుజన్‌రావు, వెంకటరమనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం దృష్ట్యా విధులకు హాజరు

- ఔట్‌సోర్సింగ్ కార్మిక సంఘ నేతలతో కమీషనర్ డాక్టర్ జె.అరుణ

**చిత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త:** చిత్తూరు నగర ప్రజల ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు తమ విధులకు హాజరు కావాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ కోరారు. మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం, కార్మికుల యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి చర్చించారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పారిశుధ్య లోపం కారణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్య కార్మికులు విధులకు హాజరు కావాలని ఆమె కోరారు. దీనిపై యూనియన్ నాయకులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ గోవర్ధన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ చిన్నయ్య, మున్సిపల్ అవుట్ సోర్సింగ్, ప్రజారోగ్య, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కోటమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రసన్న ప్రత్యేక పూజలు

కోట, జనవరి 7 ప్రభాతవార్త

కోటలోని కోటమ్మ ఆలయంలో ఆదివారం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లపరెడ్డి రంజిత్‌కుమార్‌రెడ్డి, పూజిత దంపతుల కుమార్తెకి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి వద్ద తలనీలాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ నల్లపరెడ్ల కుటుంబాల్లోని పిల్లలకు తల నీలాలు కోటమ్మ తల్లి సన్నిధిలో ఆనవాయితీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. నల్లపరెడ్డి జగదీష్‌కుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

కోట, జనవరి 7 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం కోటలోని రెడ్డి కళాభవన్‌లో నియోజకవర్గ స్థాయిలో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు, గూడూరు రూరల్ మండలాల పరిధిలోని రెడ్డి సామాజిక వర్గం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాశిం సునీల్‌కుమార్ మాట్లాడుతూ 2014-19 వరకు నియోజకవర్గంలోని ప్రతి పల్లెలోను రోడ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ భవనాలు, డ్రైనేజీ, మంచినీటి పథకాలు, తుపాను షెల్టర్లు వంటి అనేక అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. ఈ రెడ్డి సామాజిక ఆత్మీయ సమావేశానికి 600 మంది రెడ్డి కుటుంబాల నుంచి తరలివచ్చారంటే తన వ్యక్తిత్వం, తన మంచితనం తనకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ ప్రాంతంలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అటు నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ శివకోటారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి తూపిలి రాధాకృష్ణరెడ్డి, జిల్లా రైతు ఉపాధ్యక్షుడు నెల్లూరు మోహన్‌రెడ్డి, సర్వోత్తమరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కిషోర్‌నాయుడు, వెంకటేశ్వర్లురాజు, గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు దుస్తులు పంపిణీ

సూళ్లూరుపేట, జనవరి 7 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి అధ్యక్షురాలు నాదెండ్ల శాంతకుమారి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం రోటరీ క్లబ్ ముందుకొచ్చి వారికి దుస్తులు అందజేయడం సంతోషకర పరిణామం అన్నారు. సహకారం అందించిన రొటేరియన్లు బాలు లోకనాథం, బాలు మోహన్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మున్సిపల్ కమిషనర్ ఎన్.నరేంద్రకుమార్, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.దశరథరెడ్డి, ఎం.వినయ్ కుమార్, అలవల సుధాకర్‌రావు, తన్నీరు శేషగిరిరావు, వేనాటి శివకుమార్‌రెడ్డి, డాక్టర్ ధనంజయ, డాక్టర్ సాయిబాబా, శ్రీరాములు యాదవ్, సుంకర ప్రతిమ, కె.రామకృష్ణ, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



సూళ్లూరుపేట, జనవరి 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాలకు చేయూతనిస్తూ సంక్షేమ ప్రభుత్వంగా పేరొందిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన రూ.3 వేలు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేలు అవ్వాతాతలకు పింఛన్ అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిశెట్టి నరేంద్రకుమార్, వైస్ ఛైర్మన్‌లు పోలూరు పద్మ, చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణారెడ్డి, పముజుల విజయలక్ష్మి, సౌజన్య, రమ్మ, అయితా శ్రీధర్, తుపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన సదస్సు

**చిట్టమూరు, జనవరి 7 ప్రభాతవార్త** జనవరి 12 నుంచి ప్రారంభం కానున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షాలెట్ తెలియజేశారు. స్థానిక మండల పరిషత్ జరిగే ఈ అవగాహన సదస్సులో గూడూరు డిఎల్‌పిఓ వెంకటరమణ, ఇతర మండల అధికారులు హాజరవుతారని తెలిపారు. జనవరి 12వ తేదీన యాకసిరి గ్రామంలో ప్రారంభమవుతుందని, 23వ తేదీన పల్లంపర్తి గ్రామంలో ఈ సంకల్ప యాత్ర ముదుస్తుందని ఆమె తెలియజేశారు.

## మరమ్మతులు వద్దు.. శాశ్వత రోడ్డే ముద్దు

**సూళ్లూరుపేట, జనవరి 7 ప్రభాతవార్త** సూళ్లూరుపేట తీరప్రాంత గ్రామాలైన తూర్పుపల్లెలుగా పిలువబడే కొరిడి, దామరాయ, కటపట్ర ప్రాంతాలకు వెళ్లే రోడ్డు మార్గాన్ని తాత్కాలిక మరమ్మతులు చేయవద్దంటూ ఆ ప్రాంతాల ప్రజలు ఆదివారం మరమ్మతులు చేపడుతున్న వారిని అడ్డుకున్నారు. గత 30 సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్నప్పటికీ తమకు శాశ్వతమైన రోడ్డు మార్గాన్ని కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపిస్తున్నాయని అన్నారు. పక్షుల పేరుతో తమ ప్రాణాలను తాకట్టు పెడుతూ పక్షులకు ఇచ్చిన ప్రాధాన్యత మనుషులకు ఇవ్వకుండా ప్రభుత్వాలు వ్యవహరించడం శోచనీయం అన్నారు. శ్రీహరికోటకు వెళ్లే రోడ్డు మార్గం నుంచి తమ గ్రామాలకు తారు రోడ్డు నిర్మిస్తేనే ఉపయోగకరమని, కేవలం తాత్కాలిక మరమ్మతులు చేపడితే అవి అంతంతమాత్రంగానే ఉంటాయని వారు తెలిపారు. ఈ తతంగం గత ఎన్నో సంవత్సరాలుగా జరుగుతూనే ఉందని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా తమ సమస్యలు తీర్చడంలేదని వాపోయారు. అనంతరం అక్కడి గ్రామస్థులకు గ్రామపెద్దలు నచ్చజెప్పి ప్రస్తుతానికి తుపానుకు దెబ్బతిన్న రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేసేందుకు అడ్డుపడవద్దని శాంతింపచేశారు. త్వరలోనే ఈ విషయాన్ని నేతల దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారులకు తెలిపి పరిష్కారం కోసం అందరం కృషి చేస్తామని నచ్చచెప్పి రోడ్డు పనిని ప్రారంభించారు.

## పేదలకు సేవ చేయడమే స్వామి వివేకనంద యువ సైన్యం లక్ష్యం

: ఎపిపి కేజే ప్రకృలి కుమార్



వెంకటగిరిరూరల్ జనవరి 3 ప్రభాతవార్త: వెంకటగిరి నియోజకవర్గంలో సామాన్య పేదలకు సేవ చేయడంతోపాటు వారి అవసరాలను తెలుసుకొని వారిని వెంటనే పరిష్కరించడమే స్వామి వివేకనంద యువ సైన్యం లక్ష్యం అని ట్రస్టు వ్యవస్థపకులు ఎపిపి కేజే ప్రకృలి కుమార్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లడుతూ స్వామి వివేకనంద యువ సైన్యం స్థాపించినప్పుటు నుంచి ఇప్పటి వరకు 777 సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆకలి గా ఉన్నవారికి అకలి తీర్చడంతోపాటు పారిశుధ్య కార్మికుల బాగోగులు చూడటంతోపాటు వారికి బట్టలు ఇతర వస్తు సామగ్రి అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సభ్యులు గోపి, శ్యామ్, పణి తదితరులు పాల్గోన్నారు.

## టిడిపి జన్మభూమి కమిటీల పెత్తనం..వైసీపీ అసలైన లబ్ధిదారులకే అందలం

- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ, జనవరి 7 ప్రభాతవార్త

గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి వారి ఇష్టారీతిగా పింఛన్లు వంటివి పంపిణీ చేశారని, ప్రస్తుతం తమ వైసీపీ పాలనలో అసలు సిసలైన లబ్ధిదారులను గుర్తించి రాజకీయాలకు అతీతంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన తడ ఎంపిపి కార్యాలయంలో పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. మండల పరిధిలో 75 మందికి నూతనంగా పింఛన్లు పెంచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సంజీవయ్యను మండలంలోని పలువురు పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొళవి రఘు, మండల వైసీపీ అధ్యక్షుడు కెలివి ఆర్ముగం, జెసిఎస్ కన్వీనర్ ఆర్‌కె సుందరం, పార్టీ నాయకులు కె.వాసుమొదలి, టి.కోదండం, పర్వతరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మారంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, మునీష్‌రెడ్డి, తిరుమూరు రవిరెడ్డి, మునుస్వామిరెడ్డి, జయకుమార్, కామిరెడ్డి నందారెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

సూళ్లూరుపేట, జనవరి 7 ప్రభాతవార్త

సూళ్లూరుపేట లయన్స్ క్లబ్ ఆఫ్ షార్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద ఆదివారం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు కాళంగి విజయకృష్ణ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆదిశేషారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు జెట్టి, కోశాధికారి అప్పారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో రేషన్ బియ్యం పట్టివేత

సూళ్లూరుపేట, జనవరి 7 ప్రభాతవార్త

నాయుడుపేట నుంచి చెన్నైకి అక్రమంగా లారీలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఆదివారం సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో సమీపంలో విజిలెన్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా 330 బస్తాలు బియ్యం, 17వేల 350 కేజిల తమిళనాడు పిడిఎస్ రేషన్ బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని లారీతో సహా సూళ్లూరుపేట ఎంఎల్ పాయింట్ వద్ద భద్రత నిమిత్తం ఉంచామని సిఎస్ డిటి ఓబయ్య తెలిపారు. ఎం.ప్రవీణ్‌రెడ్డి, డ్రైవర్ బి.మురళిపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

## బిసిలపై జగన్ కపట ప్రేమ

**నాయుడుపేట, జనవరి 7 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిలపై కపట ప్రేమను చూపిస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆరోపించారు. వైసీపీ నాయకులు బిసి సాధికార యాత్ర పేరుతో బస్సుయాత్రలు చేస్తూ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నాయుడుపేటలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి బిసి సాధికార బస్సు యాత్రలపై మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిసిలకు సముచిత స్థానం కల్పించి, వారిని రాజకీయంగా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- టిడిపి సీనియర్ నేత ఓజిలి వెంకటయ్య

ఓజిలి, జనవరి 7 ప్రభాతవార్త

రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే ముందు చూపు, దూరదృష్టి, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న విజన్ ఉన్న నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే సాధ్యమని ఓజిలి మండల టిడిపి సీనియర్ నేత ఓజిలి వెంకటయ్య పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడి తప్ప ఏమీ జరగడం లేదన్నారు. పిల్లల భవిషనయత్, భావితరాల భవిష్యత్తును నిలువునా నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత రాష్ట్రం నుంచి వలసలు పోతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దార్శనికుడు, విజన్ ఉన్న నాయకుడు, బిల్‌గేట్స్, బిల్ క్లింటన్, సత్య నాదెండ్ల వంటి వారితో కలిసి సాఫ్ట్‌వేర్ రంగాన్ని పరుగులు పెట్టించి ప్రపంచ దేశాల్లో గుర్తింపు తీసుకొచ్చిన చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రగతి సేవాసంస్థకు రూ.లక్ష విరాళం

గూడూరు, జనవరి 7 ప్రభాతవార్త

ప్రజోపయోగకరమైన సేవలు నిర్వహిసునతన్న ప్రగతి సేవాసంస్థకు పిఎస్ఆర్ ట్రస్టు తరపున తమ వంతుగా లక్ష రూపాయలు నగదు ఇవ్వనున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ ప్రకటించారు. గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో వైసీపీ నేత పొనకా శివకుమార్‌రెడ్డి నివాసానికి ప్రగతి సేవాసంస్థ ప్రతినిధులు చేరుకొని శివకుమార్‌రెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారు కూడా సంస్థ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చేపట్టే కార్యక్రమాలను పొనకా దంపతులకు సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ తదితరులు వివరించారు. అనంతరం శివకుమార్‌రెడ్డి, దేవసేనమ్మ దంపతులను సంస్థ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కాటూరి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, జి.చంద్రశేఖర్, రాము, రామ్మోహన్‌రావు, దయాకర్, రమేష్, సతీష్, వెంకటేశ్వర్లు, మునిప్రసాద్, కుమార్‌నాయుడు, డీన్ శ్రీహరి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి మరమ్మతులు చేసిన అధికారులు

- 'వార్త'కు స్పందన



ఓజిలి, జనవరి 7 ప్రభాతవార్త

'వార్త' కథనానికి స్పందన లభించింది. మండల కేంద్రం ఓజిలి నుంచి నాయుడుపేటకు వెళ్లే మార్గంలోని ప్రధాన రహదారిపై ఇటీవల తుపాను ప్రభావంతో గండి పడింది. అధికారులు, పాలకులు పట్టించుకోలేదు. ఈ సమస్యపై 'వార్త' దినపత్రికలో ప్రచురితమైంది. ప్రచురితమైన కథనానికి పాలకులు, అధికారులు వెంటనే స్పందించారు. రహదారిపై జెసిబి సహాయంతో మట్టిని తరలించి ఆ రహదారిని బాగు చేశారు. దీంతో ఇంతకాలం ఇబ్బందులు పడిన వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆరోగ్యం మానసిక ఉల్లాసం కోసం క్రీడలు దోహదపడతాయి

కామాండెంట్ ప్రకాష్

వెంకటగిరి, జనవరి 7, ప్రభాతవార్త

విధి నిర్వహణతో పాటు సిబ్బంది క్రీడలు పట్ల శ్రద్ధ శుభాలని వెంకటగిరి 9వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ప్రకాష్ తెలిపారు. ఆదివారం తొమ్మిదో బెటాలియన్‌లో వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కమాండెంట్ పి. ప్రకాష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు పట్ల శ్రద్ధ చూపితే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అని చెప్పారు. విద్యార్థులు కూడా చదువులతో పాటు క్రీడల పట్ల, శ్రద్ధ చూపాలని తెలిపారు. ప్రారంభోత్సవంలో మొదటి రోజు 800 మీటర్స్ ఫైనల్ రన్ జావలింత్రో, డిస్కస్‌త్రో, వాలీబాల్, హైజంప్, లాంగ్ జంప్ తదితర స్పోర్ట్స్‌ని పెట్టడం జరిగింది. అసిస్టెంట్ కమాండెంట్స్ ఎంఎల్ మనోహర్, ఆనంద్, ఇతర ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## అవినీతిని ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టడం దారుణం

ఏపి ప్రజాఐక్యవేదిక అధ్యక్షుడు గద్దల మునయ్య

**వెంకటగిరి, జనవరి 7, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా డక్కిలి మండలం వెలుగు కార్యాలయం నందు జరిగిన అవినీతి అక్రమాలపై సమాచార హక్కు 2005 చట్టం ద్వారా అడిగినందుకు వెలుగు ఏపిఎం పోలమ్మ అక్రమ కేసు పెట్టడం దారుణమని ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గద్దల మునయ్య తెలిపారు. ఆదివారం ఐక్యవేదిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు కుల సంఘాల దళిత గిరిజన సంఘాల రాజకీయ పార్టీ నాయకులు ప్రజాసంఘ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించినటువంటి వాక్ స్వతంత్ర హక్కును కాలరాస్తూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పథకాల వివరాలను అడిగితే సంబంధిత అధికారులు వారి యొక్క తప్పులన కప్పి పుచ్చుకోవడానికి ప్రశ్నించే వారిపై అర్థం లేని అక్రమ కేసులు పెట్టడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాల మహానాడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కన్వీనర్ దక్కా చిరంజీవి, ఏపి అరుణోదయసాంస్కృతికసమైక్యరాష్ట్రకన్వీనర్ దంధవోలు కృష్ణయ్య, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు ముత్యంచెంచుకృష్ణ, ఎమ్మార్పీఎస్‌నాయకులుపల్లిపాటిరవి, గోవిందరంగయ్య, మాల మహానాడు నాయకులు నన్నంమునెయ్య, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు అక్కుర్తి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయ స్థితిలో టెన్నిస్ దిగ్విజయం...దండు లక్ష్మి సిరి

**-దేశంలో నాలుగవ ర్యాంకులో ఉన్న క్రీడాకారిణికి ఆర్థిక లోటు-పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**-టెన్నిస్ క్రీడాకారిని దండు లక్ష్మి సిరిపై ప్రత్యేక కథనం**





గూడూరు, జనవరి 7 ప్రభాతవార్త :గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతానికి చెందిన దండు మహేష్ రెడ్డి, ప్రవంతి దంపతుల కుమార్తె లక్ష్మీ సిరి టెన్నిస్ క్రీడలు వివిధ దేశవాళీ, ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో విజయం సాధిస్తూ ప్రతిభ కనబరుస్తుంది. ప్రస్తుతం ఇండియాలో నాలుగో ర్యాంకులో కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయదారిత కుటుంబంలో పుట్టి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న దండు లక్ష్మి సిరి టెన్నిస్ క్రీడలో ప్రతిభ సాధిస్తూ పలువురు రైతు బిడ్డలకు, క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుంది. గత ఎనిమిది సంవత్సరాలుగా ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్‌లో టోర్న మెంట్‌లో ప్రతిభ కనపరుస్తూ ఎంతో ప్రతిభ సాధించింది. ఇటీవల ప్రపంచ స్థాయి టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనపరిచి ప్రస్తుతం ఫైనల్స్ కు చేరుకుంది. ఇటివల జరిగిన ఢిల్లీ, గోహతి ఫైనల్స్‌లో ప్రతిభ కణపరిచిన సత్తా చాటుకుంది. టెన్నిస్‌లో వివిధ విభాగమైన బేసిక్ 30, బేసిక్ 60, బేసిక్ 100, జె 100లో ప్రతిభ కనబరిచి దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఇటీవల పూణెలో జరిగిన టోర్నమెంట్‌లో డబుల్స్‌లో రన్నర్‌గా, సింగిల్స్‌లో విన్నర్‌గా నిలిచింది. గత సంవత్సరంలో బెంగళూరులో నిర్వహించిన ప్రపంచ స్థాయి టోర్నమెంట్‌లో (జె 30)లో సింగిల్స్, డబుల్స్‌లో విజేతగా నిలిచింది. ఇటీవల చండిఘర్‌లో జరిగిన టోర్నమెంట్‌లో డబ్బుల్స్‌లో రన్నర్‌గా, జె 200లో అర్హత సాధించింది. నేడు కలకత్తాలో జరగబోయే జె. 200 ప్రపంచ స్థాయి టోర్నమెంట్లో జరిగే మెయిన్ డ్రాలో పాల్గొననుంది. దేశంలో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 27న చెన్నైలోని ఎస్‌డి, ఎటి.ఏలో జరిగే ఖెలో ఇండియా టోర్నమెంట్‌లో పాల్గొననుంది.

# అభ్యర్థి ఎవరైనా సరె గెలుపు మనదే

**జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**




తిరుపతి టౌన్, జనవరి 7 ప్రభాతవార్త : తిరుపతి టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా సరే గెలుపు మాత్రం మనదే కావాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన బలిజ ఉద్యోగుల, మేధావుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని 2024 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కులాన్ని ప్రేమి స్తూనే ఇతర కులాలను గౌరవించాలన్నారు. పవన్ కళ్యాణ్ కూడా కులాలను కలిపే విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయం చేయాలన్నారన్నారు. అన్ని సామాజిక వర్గాలతో కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. మాటల్లో, భాషలో ఎక్కడా తేడా లేకుండా ఇతర సామాజిక వర్గాలను గౌరవించాలన్నారు. త్యాగంతో, నిస్వార్థంగా పని చేయడం వల్లే వాళ్లను ఇంకా గుర్తించి గౌరవిస్తున్నామన్నారు. అలాంటి గుణగణాలు ఉన్న ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. ఒక్కో మేధావి అయిదు వందల ఓట్లను ప్రభావితం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగణమ్మ, టిడిపి నాయకులు వూక విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, డా. సురేంద్ర, బీజేపి నాయకులు సామంచి శ్రీనివాస్, జనసేన రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, రాష్ట్ర కార్యక్రమాల కోఆర్డినేటర్ పగడాల మురళి, రాయలసీమ మహిళా కోఆర్డినేటర్ ఆకుల వనజ, జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆనంద్, హేమకుమార్, బాటసారి, చంద్రగిరి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఇంచార్జి దేవర మనోహర్, జిల్లా యువనాయకులు యువరాజ్ రాయల్, నగర ఉపాధ్యక్షులు పార్దు, నగర కార్యదర్శులు కిరణ్ కుమార్, మనోజ్, గౌస్ భాషా, దిలీప్, అర్బన్ అద్యక్షులు జనసేన సాయి, జనసైనికులు మోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం చేయకుంటే...తప్పుకుంటా : ఎమ్మెల్సీభరత్



శాంతిపురం, జనవరి 7 ప్రభాతవార్త : కుప్పం నియోజకవర్గ ప్రజలు తనకు ఓ అవకాశం కల్పించాలని, తాను ప్రజ లకు న్యాయం చేయకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షు డు భరత్ పేర్కొన్నారు. ఆదివారం కడపల్లి వద్ద జరిగిన వన్నియకులక్షత్రియ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే వన్నియకులక్షత్రియులకు తగు గుర్తింపు లభించిందన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు 35 ఏళ్లుగా పట్టించుకోలేదన్నారు. శాంతిపురం మండలంలో కూడా వన్నియకులక్షత్రియులు వైకాపా వైపే ఉన్నట్లు తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ దండపాణి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎమ్మెల్సీ భరత్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించేందుకు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ, మాజీ రెస్కోఛైర్మన్ చక్రపాణిరెడ్డి, కుప్పం కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, సంఘ అధ్యక్షుడు వేణుగోపాల్, కుప్పం జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, కుమారరాజా, మురుగన్, ఆర్ముగం, వెంకటాచలం, సంపంగి, చలపతి, బాలసుబ్రమణ్యం, రమేష్, దేవేంద్ర, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ పత్రాల మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి : డిప్యూటీ సిఎం



ఎస్ఆర్‌పురం, జనవరి 7 ప్రభాతవార్త: సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను రూపొందించి పక్కాగా అమలు చేశారని డిప్యూటీ సిఎం నారాయణస్వామి అన్నారు. మండల కేంద్రం ఎస్ఆర్ పురంలో ఆదివారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక, కొత్త పెన్షన్ మంజూరైన వారికి పెన్షన్లు అందించే కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నిరుపేద విద్యార్థుల కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంగ్లీషు మీడియం విద్యకు శ్రీకారం చుట్టారన్నారు. అలాగే పేదవారి పిల్లల కోసం అమ్మఒడి, ఉచిత యూనిఫాం, విద్యా దీవెన తదితర పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎస్ఆర్ పురం మండల పరిధిలో నిర్మిస్తున్న బ్రిడ్జిని మూడు నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటా మన్నారు. మండల పరిధిలో ఇప్పటి వరకు 170 కోట్ల రూపాయలతో 80 శాతం రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోసం చంద్రబాబునాయుడు అండ్‌కో అదే డ్రామాలను ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ మొత్తం రూ.3 వేలు, కొత్తగా పెన్షన్ మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్‌ను డిప్యూటీ సిఎం అందజేశారు.

**తెలుగుదేశం మాజీ సర్పంచ్ వైకాపాలో చేరిక :**

డిప్యూటీ సిఎం నారాయణస్వామి సమక్షంలో ఆదివారం ఉడమలకుర్తి మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకులు రవివర్మ అధికార వైకాపా తీర్థం పుచ్చుకొన్నారు. తెలుగుదేశం నాయకులు రవివర్మను డిప్యూటీ సిఎం నారాయణస్వామి పార్టీ కండువా వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిత, తహసిల్దారు బెన్నురాజ్, ఎంపిడిఓ కృష్ణయ్య, ఎంపిపి సరిత, జడ్పీటిసీ టి.రమణ ప్రసాద్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, మాజీ జడ్పీటిసీ గురువారెడ్డి, నాయకులు సూరిరెడ్డి, మణి, అనంతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండపై కిక్కిరిసిన భక్త జనం



బోయకొండ(చౌడేపల్లి), జనవరి 7 ప్రభాతవార్త : కోరినవారి కొంగుబంగారం బోయకొండ గంగమ్మ సన్ని ధానం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కొండ దినాన్ని పురష్కరించుకొని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేకాభిషేకం, అలంకరణగా వించారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలిరా వడంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, అధికార, అర్చక, సిబ్బంది యాత్రీకులకు సేవలందించారు.

## వెంకన్న ఆశీస్సులందుకోవడం సంతోషంగా ఉంది



తిరుమల, జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:పుట్టినరోజున కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కుని, ఆశీస్సు లందుకోవడం సంతోషంగా ఉందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత తెలిపారు. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శివయ్య సన్నిధిలో దర్శకేంద్రుని రాహుకేతుపూజలు



శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త : సినీ చిత్ర పరిశ్రమలో సీనియర్ దర్శకుడు రాఘవేంద్రరావు ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి కుటుంబసమేతంగా విచ్చేశారు. ఈసందర్భంగా వీరికి ఆలయాధి కారులు దక్షిణగోపురం వద్ద ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు పూజలు నిర్వహించుకుని స్వామిఅమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం వీరికి ఆలయంలోని మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వీరికి స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఆలయాధికారులు పాల్గొన్నారు.

## కన్నుల విందు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన



తిరుచానూరు, జనవరి 7 ప్రభాతవార్త : తిరుపతి గ్రామీణ మండలంలోని శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శనతో వీక్షకులకు కన్నుల విందు చేశారు. ప్రతి వారం చివరి రోజు ఆదివారం సాయంత్రం వివిధ రకాల కళాకార బృందంచే నృత్య ప్రదర్శనలో శిల్పారామంలో సందర్శకులకు అలరించడం ఆనవాయితీ.. ఇందులో భాగంగా శిల్పారామం ఏఓ ఖాధర్ వలీ సమాచారం మేరకు తిరుపతికి చెందిన సాయినాథ్ బృందంచే వివిధ రకాల ఆలాపనలకు నృత్య ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం ఏఓ ఖాధర్ వలీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ఐదో రోజుకు చేరుకున్న సమ్మె



శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త : ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె ఐదో రోజుకు చేరింది. ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్య కార్మికులు వంటావార్పుతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం అయ్యాయని ప్రభుత్వం మున్సిపల్ సమ్మెను చాలా చులకనగా చూస్తోందన్నారు. ఇది ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె ఐదో రోజుకు చేరుకున్న సందర్భంగా వంటా వార్పుతో నిరసన తెలిపారు. ప్రభుత్వం కనీసం కార్మికుల ఉడిమాండ్లు పరిష్కరించడానికి సిద్ధపడలేదని ఇప్పుడు ఇస్తున్న 15వేలు వేతనంతో హెల్త్ అలవెన్స్ రూ.6వేలు రెండు కలిపి ప్రస్తుతం రూ.21వేలు ఇస్తామన్నారని రెండు కలిపి వేతనంగా ఇస్తామని ప్రభుత్వం చెప్తోందని ఇది సరైనదేనా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరి స్తోందని దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. పారిశుద్య కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు మురళీ, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి, మున్సిపల్ కార్మిక నాయకులు హరి, జాన్, వెంకటేష్, కొండమ్మ, శారదమ్మ, మురళీకృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పక్ష వార్తలకు నిదర్శనం 'వార్త' : ఎంఎల్‌ఏ బియ్యపు



శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త. నిష్పక్షవార్తలకు నిదర్శనం వార్త తెలుగు జాతీయ దినపత్రిక అని శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వార్త దినపత్రిక కాలమాన పట్టికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతికేళ్ళుగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా జర్నలిజం విలువలను కాపాడుకుంటూ నిష్పక్షపాతంగా ప్రజల పక్షాన పోరాడుతున్న దినపత్రిక 'వార్త' ఒక్కటే అన్నారు. ఈదినపత్రిక నందు ఎంతో అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ముక్కుసూటిగా ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో సామాజిక బాధ్యతను నిర్వర్తించడం అభినందనీయం అన్నారు. జర్నలిజం విలువలను కాపాడుకుంటూ వార్తలు అందించడంలో ముందంజలో ఉన్నారని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఎన్నో జఠిలమైన సమస్యల పరిష్కారంలో వార్త దినపత్రిక తమదైన శైలిలో పరిష్కారానికి కృషిచేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్త సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనర్ హరితకు రంగస్థలి శుభాకాంక్షలు



తిరుపతి,జనవరి 7ప్రభాతవార్త: స్మార్టుసిటీ తిరుపతి నగర పాలకసంస్థ కమిషనర్ డి.హరిత పుట్టినరోజు పురస్కరించుకుని ఆదివారం రాయలసీమరంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. దేవదేవుడు శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని, ప్రజాసేవలో మరిన్ని పుట్టిన రోజులుజరుపుకోవాలనిఆకాంక్షించారు.సుబ్రమణ్యంరెడ్డితో కలసిగోపీనాథరెడ్డి దుశ్శాలువతో సన్మానించారు.

## 22వ జాతీయ ప్యారా అథ్లెటిక్స్‌కు ఎంపికైన పురుషోత్తం

గూడూరు, జనవరి 7 ప్రభాతవార్త : 22వ జాతీయ ప్యారా అథ్లెటిక్స్ క్రీడలకు గూడూరు పట్టణానికి చెందిన పురుషోత్తం అనే అవినాష్ దివ్యాంగ క్రీడాకారుడు ఎంపికయ్యారు. ఈ నెల 9వ తేది గోవాలో సగ్ అథ్లెటిక్స్ స్టేడియంలో ఇంటర్నేషనల్ పర్పుల్ ఆధ్వర్యంలో జరగనున్న 22వ జాతీయ ప్యారా అథ్లెటిక్స్ ఛాంపియన్ 2024 క్రీడలలో షాట్ పుట్, జావ్లిగ్ త్రో, ఎఫ్ 46 క్యాటగిరిలో అన్వేష్ ఎంపికయ్యారు. ఆంధ్ర నుండి మొత్తం 46 మంది ఎంపిక అవ్వగా వీరిలో గూడూరు పట్టణానికి చెందిన అన్వేష్ ఎంపిక అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అన్వేష్‌కు పట్టణంకి చెందిన పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.2 లక్షలు విరాళం

నాయుడుపేట, జనవరి 7 ప్రభాతవార్త : నాయుడుపేట మండలం కోనేటిరాజుపాలెం గ్రామానికి చెందిన ముప్పాళ్ల జయరామరాజు, సంపూర్ణమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు ఆలయానికి రూ.2 లక్షలు వితరణగా ఇచ్చారు. ఇందులో లక్షా 116 రూపాయలు అన్నదానానికి మరో లక్షా 116 రూపాయలు ఆలయ నిర్మాణానికి అందజేశారు. ముప్పాళ్ల రవీంద్రరాజు, శేఖర్‌రాజు, చంద్రశేఖర్‌రాజు, నాయుడుపేట (ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు), అర్జున్‌రాజు, మురళిరాజు లు ఆలయ అధికారులకు అందించారు.

# మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా...కొటాల ప్రమాణ స్వీకారం

**వైస్ ఛైర్మన్‌గా చేగు గోవర్ధన్ గుప్తా**

**అభిమానుల కోలాహలం... అట్టహాసంగా భారీ ర్యాలీ**



చంద్రగిరి, జనవరి 7 ప్రభాతవార్త: అధినాయకుడు, తమ అభిమాన నాయకుడైన ఎంఎల్‌ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆశీస్సులతో చంద్రగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా చేగు గోవర్ధన్ గుప్తా, పాలక మండలి సభ్యులు ఆదివారం మార్కెట్ యార్డు ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా సుధీర్ఘ కాలం పాటు పార్టీకి ఎనలేని సేవలందించిన కొటాల చంద్రశేఖర్‌రెడ్డి తన సతీమణి కొటాల పద్మజను రామిరెడ్డిపల్లి సర్పంచ్‌గా గెలిపించుకున్నారు. అయితే పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో కొంత ఆటుపోట్లకు లోనైన కొటాల వాటన్నింటినీ తట్టుకుని నిలబడటమే కాకుండా పార్టీ వెస్ట్ డివిజన్ అధ్యక్షుడుగా తన సత్తా చాటుకుని ఈ దఫా రామిరెడ్డిపల్లి సర్పంచ్‌గా తాను విజయకేతనం ఎగురవేయడంతో పాటు పార్టీ విజయంలో కీలకంగా పనిచేశారు. అదేవిధంగా చారిత్రాత్మక చంద్రగిరిలో వ్యాపారంగంలో తమకంటూ ప్రత్యేకతను కలిగిన చేగు గ్రూపు సంస్థల అధినేత చేగు గోవర్ధన్ గుప్తా మొదటిసారి చంద్రగిరిలో తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో ప్రొటోకాల్ కలిగిన మార్కెట్ యార్డుకు ఛైర్మన్‌గా కొటాల చంద్రశేఖర్ రెడ్డిని, వైస్ ఛైర్మన్‌గా చేగు గోవర్ధన్ గుప్తాను నియమించిన ఎంఎల్‌ఏ అభినందనలు తెలియజేశారు. వైసిపి యువజన నాయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో కలసి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో చంద్రగిరి టవర్ క్లాక్ నుండి మార్కెట్ యార్డు వరకు భారీ బైక్ ర్యాలీతో వేధిక వద్దకు తీసుకువచ్చారు. రైతన్నల శ్రేయస్సు లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తుడా ఛైర్మన్, ఎంఎల్‌ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. 2019లో ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి మార్కెట్ యార్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుచానూరు మార్కెట్ యార్డు పరిధిలో వున్న చంద్రగిరిని విడదీసి చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళ్యం మండలాల రైతుల క్షేమం దృష్ట్యా మూడు మండలాలను కలిపి మార్కెట్ యార్డుగా తీసుకువచ్చినట్లు తెలిపారు.

**-మార్కెట్ యార్డు ఆవరణలో రైతు బజార్ : మార్కెట్ యార్డు ఛైర్మన్ కొటాల**

చంద్రగిరి మార్కెట్ యార్డు ఆవరణలో అసంపూర్తిగా మిగిలిపోయిన భవనాలను ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారంతో త్వరితగతిన పూర్తి చేసి రైతు బజార్ ఏర్పాటు చేయనున్నట్లు రైతుల హర్షధ్వానాల నడుమ మార్కెట్ యార్డు ఛైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి ప్రకటించారు. అన్నదాతలు తాము పండించిన పంటలను ఉచితంగా విక్రయించుకుందుకు ఎంఎల్‌ఏ ఇప్పటికే పంచాయతీకి ఫీజు చెల్లించినట్లు గుర్తు చేశారు. మార్కెట్ యార్డు డైరెక్టర్లుగా దాసరయ్యగారి మమత, ఉమ్మాది సురేఖ, షేక్ మహ్మాద్ హుస్సేన్, తలారి సుజాత, పి.ఉమాదేవి, కె.రవీంద్రనాధ రెడ్డి, బి.ప్రశాంతి, సి.సరస్వతి, సి.మనోహర్ రెడ్డి, పి.మల్లికార్జునరెడ్డి, ఎస్.బావజాన్, పి.భువనేశ్వరీ, కె.మన్‌మోహన్‌రెడ్డి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి రఘునాధ రెడ్డి, ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్‌రెడ్డి, సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, ఎంపిటిసిలు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాదవరెడ్డి, అజీజానుస్రత్ బహార్, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు పసల నాగరాజ, విరుపాక్షి ప్రసాద్ రెడ్డి, సిద్ధిఖ్ భాషా, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## వరిలో తెగుళ్ల బెడద

**- పురుగు మందులు పిచికారి చేస్తున్న రైతులు**

దొరవారిసత్రం, జనవరి 7 ప్రభాతవార్త : వరి పంటలో చివరి దశలో తెగుళ్ల బెడదతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. మొన్నటి వరకు తుపాను తీరని నష్టం కలిగిస్తే దెబ్బతిన్న వరి పంట తెగుళ్ల బెడదతో మరోవైపు దెబ్బ తీస్తోంది. దొరవారిసత్రం మండలం పోలిరెడ్డిపాలెం, తనయాలి, బూదూరు, కల్లూరు, శ్రీధనమల్లి, ఏకొల్లు తదితర గ్రామాల్లో వేసిన ఎలిది పైరు చివరి దశలో ఉంది. అయితే ఈ వరి పంటకు అగ్గి తెగులు సోకడంతో రైతులు అల్లాడుతున్నారు. దీనికి వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ప్రైవేటు ఫర్టిలైజర్స్ డీలర్ల సహాయంతో వివిధ రకాల కంపెనీల మందులను పంటలకు పిచికారి చేస్తున్నారు. ఇంకో 20 నుంచి 30 రోజుల లోపల పంట కోతకు వచ్చే దశలో ఉంది. అయితే ఒక్కసారిగా తెగులు పంటకు సోకడంతో అన్నదాతలు దిగాలు పడుతున్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం

**టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధికార ప్రతినిధి నవీన్ చంద్రయాదవ్**



గూడూరు, జనవరి 7 ప్రభాతవార్త : గూడూరు డివిజన్‌లోని హాస్టల్స్ సందర్శనలో భాగంగా చిల్లకూరులో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. ఈ విషయం గురించి టిఎన్ఎస్ఎఫ్ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధికారి ప్రతినిధి నవీన్ చంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ పిలుపుమేరకు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి పాశం సునీల్ కుమార్ ఆదేశాలనుశారం గురుకుల పాఠశాలలో పర్యటించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నామని అన్నారు. విద్యార్థుల సమస్యలు విన్నాక జగన్మోహన్ రెడ్డి మేనమామ కాదు కంసమామ అనేది అర్థం అయిందని అన్నారు. కనీసం వారి యొక్క నిత్యవసర సమస్యలను పరిష్కరించలేకపోవడంలో ఈ ప్రభుత్వం ఉందని, వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తి ప్రతిభను గుర్తించకపోగా వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని బయట స్కూల్ లెవల్ గేమ్స్ ఆడటానికి వెళ్లాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకుల పాఠశాలలో ఇదే పరిస్థితి ఉండటం సిగ్గుచేటు అని అన్నారు. తెలుగుదేశం హాయంలో కట్టిన భవనాలకు మరమ్మత్తులు కూడా చేయించకపోవడం వలన విద్యార్థులు చూలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కటి వారి నాయకులకు పంపుతున్నామని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి, పాశం సునీల్ కుమార్ శాసనసభ్యులుగా గెలిచిన వెంటనే వీటన్నిటికి పరిష్కారం చూపుతామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిఎన్ఎస్ఎఫ్ గూడూరు నియోజకవర్గ నాయకులు మురళీకృష్ణ, సునీల్ యాదవ్, పృథ్విరెడ్డి, వాసుగౌడ్, ముత్యాలయ్య, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం విజయానికి ప్రవాసాంధ్రులు సహకారం

**- ఎమ్మెల్సీలు డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిలు**

పాలసముద్రం, జనవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రవాసాంధ్రులు కర్నాటకలో స్థిరపడ్డ తెలుగు వారు పూర్తి సహకారం అందించాలని తెలుగుదేశం ఎమ్మెల్సీలు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. బెంగళూరులోని దేవగౌడ పెట్రోల్ బంకు సమీపంలోని శ్రీహరి కళ్యాణమండపంలో ఆదివారం ప్రవాసాఆంధ్రులు, బెంగళూరులో స్థిరపడిన తెలుగువారితో జిడి నెల్లూరు నియోజకవర్గ 'దేశం' ఇన్‌ఛార్జీ డాక్టర్ థామస్ పరిచయ కార్యక్రమంను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రభావశీలుర గుర్తింపు కమిటీ సభ్యులు భీమినేని చిట్టిబాబు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీలు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై సిఎం వైఎస్ జగన్ అవినీతి మరకలు అంటించడానికి అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు అరెస్టయిన సందర్భంగా కర్నాటక రాష్ట్రంలోని తెలుగు ప్రజలు, ప్రవాసాంధ్రులు ఆయనకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు.

**CHANGE OF NAME**

I,**SINGANA VENKATA RAMAIAH** (old Name) R/at DNo.1/79, Mittameeda Palli V&P, Rajampeta (M), Annamayya Dist.AP. I have changed my name to **SINGANA VENKATA RAMANA NAIDU** S/o SINGANA NARAIAH (New Name)